గాజాపై ఇజ్రాయిల్ దాడులు ఖండించండి

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పాలస్తీనా దేశంలోని గాజాపై గత నెల రోజులుగా జరుగుతున్న భూతల, గగన తలం దాడులను ఇజ్రాయిల్ దేశం వెంటనే ఆపాలని, అలాగే ఇజ్రాయిల్ దాడులను అందరూ ఖండించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు పిలుపునిచ్చారు. అలాగే పాలస్తీనా పైన ఇజ్రాయిల్ దేశం చేస్తున్న పోరును సమర్ధిస్తున్న అమెరికా, బ్రిటన్, జర్మని దేశాల మొండి వైఖరిని ఖండించారు. ఇజ్రాయిల్ దేశం పాలస్తీనాలోని గాజాపై చేస్తున్న అరాచక దాడులను ఖండిస్తూ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు ఎస్.కోటలోని దేవి బొమ్మ జంక్షన్ వద్ద శుక్రవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు మాట్లా దుతూ గాజాపైన ఇజ్రాయిల్ జరుపుతున్న దాడుల మూలంగా వందలాది మంది పిల్లలు, వృద్ధులు, మహిళలు, అమాయక ప్రజలు చనిపోతున్నా ఆ సమస్య పరిష్కారా నికి మానవతా దృక్పథంతో ఇతర దేశాలేవి ముందుకు రాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఐక్యరాజ్య సమితి చేసిన సూచనలను కూడా ఇజ్రాయిల్ లెక్కచెయ్యకుండా దాడులు కొనసాగించడం అమానవీయమని అన్నారు. ఇజ్రాయిల్ ఇప్పటికైనా పాలస్తీనా దేశంపై చేస్తున్న దాడులు ఆపేలా భారత ప్రధాని మోడి కృషి చేయాలని, పాలస్తీనాకు మద్దతుగా నిలవాలని కోరారు. అమెరికా, జర్మనీ, బ్రిటన్ దేశాలు ఇజ్రాయిల్ దేశాన్ని రెచ్చగొట్టే ధోరణిని విడనాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్ది కృష్ణ, మండల నాయకులు ఎన్.కె.స్వామి, వై.అప్పారావు, దోమ రామకృష్ణ, అచ్చిబాబు, ఎం.నారాయణరావు, కోలా సాయి, బి.నాగేశ్వరరావు, బహుదూర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దాడులను ఖండించండి

సిపిఐ సిపిఎం, ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్

బొబ్బిలి : పాలస్తీనా 'గాజా' ప్రజలపై ఇజ్రాయిల్ నేతన్యహు ప్రభుత్వం చేస్తున్న మారణకాండను ఖండిస్తూ శుక్రవారం రాత్రి పట్టణం దక్షిణ దేవుడు సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, సిపిఎం, పట్టణ కళాసీ సంఘం, అఖిల భారత విద్యార్థి సమైక్య అఖిలభారత యువజన సమైక్య ఆధ్వర్యంలో పాలస్తీనా ప్రజలకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ మృతులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈనెల 7న ఇజ్రాయిల్ పై హమాస్ చేసిన దాడులను సాకుగా చూపి ఇజ్రాయిల్ దేశాధినేత నేతన్యాహు పాలస్తీనా ప్రజలపై వందల కొలది రాకెట్ దాడులు చేసి, విధ్వంసం సృష్టించి,నిరాయుధులైన వేలాదిమంది పౌరులను, పసిపిల్లలను, వృద్ధులను చంపడం అంతర్జాతీయ యుద్ధ నియమాలకు వ్యతిరేకమన్నారు. పాలస్తీనా భూభాగాన్ని అక్రమంగా ఆక్రమించి స్వంత దేశంలోనే పాలస్తీనా ప్రజలకు నిలువ నీడ లేకుండా చేసిన ఇజ్రాయిల్ ప్రభుత్వం తమ భూభాగాన్ని తిరిగి పొందడానికి పోరాడుతున్న పాలస్తీనా జాతి ప్రజలను అంతం చేయడమే లక్ష్యంగా రాకెట్ దాడులకు పాల్పడిందని మండిపడ్డారు. అమెరికా తన ఆయుధ వ్యాపారం కోసం ఇరు దేశాల మధ్య చిచ్చులు పెట్టి ఇజ్రాయిల్ దేశానికి ఆయుధాలు అందించి ఆ దేశాధినేత నేతన్యాహును తన చెప్పుచేతల్లో ఉంచుకొని పాలస్తీనా భూభాగంలోని ఆయిల్ నిలువలని సొంతం చేసుకునే కుట్రలో భాగంగానే ఈ దాడులు జరుగుతున్నాయన్నారు.

యుద్ధోన్మాద దేశాలైన అమెరికా, ఇజ్రాయిల్ దేశాలలో పాలస్తీనా ప్రజలపై జరుగుతున్న మారణకాండ కు వ్యతిరేకంగా లక్షలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి యుద్ధాన్ని నిలిపివేయాలని, శాంతిని నెలకొల్పాలని ప్రదర్శనలు జరుపుతున్నా అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఏమాత్రం మానవత్వం లేకుండా పాలస్తీనా ప్రజలపై మారణహోమాన్ని సృష్టిస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యుఎన్ఓ తక్షణమే స్పందించి ఇరుదేశాలతో చర్చలు జరిపి,'పాలస్తీనా -ఇజ్రాయేల్ 'ను రెండు దేశాలుగా విభజించి తక్షణమే యుద్ధాన్ని నివారించి,శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి బి రవికుమార్, సిపిఎం నాయకులు పి శంకర్రావు, పట్టణ కళాసీ సంఘం నాయకులు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

విశాలాంధ్ర -గుర్ల: మండలంలో దమంసింగి గ్రామానికి చెంది న కడగల లక్ష్మణ రావు ఇటీవలే మరణించారు. ఆ కుటుంబానికి వైయస్సార్ బీమా తక్షణ సాయం రూ.10 వేల నగదును నామినికి ఎల్లమ్మకు వైసిపి యువ నాయకులు మీసాల ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. మిగతా రూ.90 వేల నామిని వ్యక్తిగత ఖాతాలో జమవు తుందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిన్నారావు, రాజారావు, రామస్వామినాయుడు ఉన్నారు.

ప్రధాని మోడీ మనసు మార్చాలని మహాత్మునికి వినతి

విశాలాంధ్ర-గజపతినగరం: భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ మనసు మార్చాలని కోరుతూ వామపక్ష పార్టీలు అయినా సిపిఐ సిపిఎం లు గజపతినగరం సచివాలయం ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు దేశవ్యాప్త పిలుపుమేరకు ఈ కార్యక్రమం జరిగింది సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని అమెరికా దౌర్జన్యం అరికట్టాలని ప్రధాని మనసు మార్చాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు జి శ్రీనివాస్ ఆర్ రాములు ఏఐటియుసి నాయకులు పురం అప్పారావు పాల్గొన్నారు.

పక్కాగా ఓటర్ల జాబితా : అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ ఓటుహక్కు

కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం,: ఎటువంటి తప్పులు లేకుండా, అత్యంత పకడ్బంధీగా ఓటర్ల జాబితాను రూపొందించాలని కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఆర్డిఓలు, వివిధ మండలాల తాశిల్దార్లతో శుక్రవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా ఓటర్ల జాబితా సవరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబరు 31వరకు వచ్చిన క్లెయిములన్నిటినీ పది రోజుల్లో విచారణ జరపాలని ఇప్పటికే ఆదేశించడం జరిగిందని చెప్పారు. ఫారమ్ 6 లు సుమారు 5,100, ఫారమ్ 7 లు 4668, ఫారమ్ 8 లు 1569 పెండింగ్ ఉన్నాయని చెప్పారు. క్లెయిములు పెండింగ్ ఉండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో పెండింగ్‌లో ఉన్న క్లెయిములు మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు. వెంటవెంటనే కంప్యూటర్‌లో ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఒకే డోర్ నెంబరుతో ఉన్న ఓట్లు, ఒకే ఇంటిలో పదికి పైగా ఉన్న ఓట్లపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి, విచారణ జరపాలని ఆదేశించారు. పై పోర్షన్, ప్రక్కపోర్షన్‌లో ఉంటున్నవారికి వేరే డోర్ నంబరు కేటాయించాలని సూచించారు. ఓటు తొలగించేముందు తప్పనిసరిగా నోటీసు ఇవ్వాలని స్పష్టం చేశారు. యువ ఓటర్లపై దృష్టి పెట్టాలని, అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలని ఆదేశించారు. కళాశాలల్లో చదువుతున్న ఒక్క విద్యార్థిని కూడా వదలకుండా ఓటుహక్కు కల్పించాలని చెప్పారు. ఓటర్లలో సుమారుగా 3.5 శాతం మంది 18 లేదా 19 ఏళ్ల వారు ఉంటారని, ఈ నిష్పత్తి ప్రకారం మన జిల్లాలో యువ ఓటర్లు ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, నియోజకవర్గ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలి

విశాలాంధ్రవిజయనగరం టౌన్: కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలని కోరుతూ. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం పిలుపుమేరకు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు ఆధ్వర్యంలో లీడ్ బ్యాంకు మేనేజర్ ఏ శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దేగల అప్పలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ బ్యాంకులు రైతులకు రుణాలు మంజూరులో అలసత్వం వహించడం అన్యాయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు ఎటువంటి గ్యారెంటీ లేకుండా రుణాలు ఇవ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల చట్టం (2019)లో పేర్కొన్న నిబంధనల ప్రకారం కౌలు గుర్తింపు కార్డులు పొందిన రైతులకు ఏ ఇతర పత్రాలు లేకుండానే పంట రుణాలు మంజూరు చేయాలన్నారు రుణాలు పొందిన కౌలు రైతులకు సున్నా వడ్డీ పథకాన్ని వర్తింప చేయాలన్నారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి పెదిరెడ్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

పదోన్నతిపై బదిలీ కావడం తప్పనిసరి

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ

విశాలాంధ్ర-వేపాడ: పదోన్నతిపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు బదిలీ కావడం తప్పనిసరని ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు. మండలంలోని బక్కునా యుడుపేట ఆదర్శపాఠశాలలో టీచరుగా పని చేస్తూ పదోన్నతిపై బదిలీ అయిన వ్యాసలపు మంజరిని శుక్రవారం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ యేతరసిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాసలపు మంజరి పాఠశాలకు విద్యార్థు లకు అందించిన సేవలను కొనియాడారు.అనంతరం పదోన్నతిపై వెళ్తున్న మంజరి మాట్లాడుతూ పాఠశాల గొప్పతనాన్ని చెప్తూ పదోన్నతిపై బదిలీ కావడం బాధగా ఉందని మళ్ళీ ఇదే పాఠశాలకు రావాలన్న కోరికను వెల్లడించారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థులందరికి మిఠాయిలను పంపిణీ చేసారు.

దివ్యాంగ విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ

విశాలాంధ్ర-గరివిడి: విజన్ -2025 లో భాగంగా స్థానిక భవిత కేంద్రంలో ఎంపీపీ మీసాల విజయలక్ష్మీ, మీసాల విశ్వేశ్వరరావు చే ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబ్‌లను వినికిడిలోపం, అంధత్వ వైకల్యం గల దివ్యాంగ విద్యార్థుల కు, సహిత విద్య ఉపాధ్యాయులుకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ మీసాల విశ్వేశ్వర రావు మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రత్యేకావసరాల పిల్లలను సాధారణ పిల్లలతో సమానంగా చూడాలని కోరారు. ఎంపిడిఓ జీ. భాస్కరరావు మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తోందన్నారు. వీటిని క్షేత్ర స్థాయిలో అందేలా ప్రతి అధికారి కృషి చేయాలని ఆయన చెప్పారు. మండల విద్యాశాఖాధికారి పి.రామారావు, డి.అప్పన్న మాట్లాడుతూ దివ్యంగ విద్యార్థులకు అందజేస్తున్న ఈ ట్యాబ్ లను సక్రమంగా వినియోగపడేటట్లు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంఈఓలు కోరారు. సుమారు 2.25 లక్షల విలువైన 9 ట్యాబ్ లను ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొండపాలెం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వెదుళ్ళవలస, ప్రభుత్వ ఉన్నత పాఠ శాల కాపు శంభాం, ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాల గొట్నంది విద్యార్థు లకు, సహిత విద్య ఉపాధ్యాయులుకు అందుకున్నవారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో సహిత విద్య ఉపాధ్యాయులు యస్.ఈశ్వరరావు, పి.నుమలత, ఉన్నత పాఠశాలల ప్రత్యేక ఉపాధ్యాయులు , సిఆర్పీలు పాల్గొన్నారు.

పాలస్తినాపై దాడులు తక్షణమే ఆపాలి

విశాలాంధ్ర-రామభద్రపురం : పాల స్థాన దేశంపై ఇజ్రాయిల్ జరుపుతున్న మెరుపు దాడులు తక్షణమే ఆపాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రాష్ట్ర వప్త కార్య క్రమంలో భాగంగా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జాతీయ రహదారిపై యుద్ధానికి వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ రాస్తారోకోవామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడారు. ఇజ్రాయిల్ కు అగ్రరాజ్యం అమెరికా వత్తాసు పలకడం మంచిది కాదని హితవుపలికారు. తక్షణమే ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని యుద్ధం ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బల్లా శ్రీను, భవాని, లక్ష్మణ, అలమండమరసు, సామిరెడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గాజాపై ఇంజ్రాయిల్ దాడిని ఖండించాలి

విజయనగరం టౌన్ : పాలస్తీనా,గాజా పై ఇజ్రాయిల్ చేస్తున్న అక్రమ రాకెట్ దాడులు, తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ రంగరాజు, నాగభూషణ్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు ఖండించారు. శుక్రవారం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వామపక్ష పార్టీల నిరసన కార్యక్రమం సుద్దేశించి వారు మాట్లాడారు అమెరికా తన ఆధిపత్యం కోసం పాలస్తీనా, ఇజ్రాయిల్ దేశాల మధ్య జాత్యహంకార చిచ్చు రేపి యుద్ధానికి ఆద్యం పోసిందని విమర్శించారు. చిన్న పిల్లలను మహిళలను కూడా విడిచి పెట్టకుండా శరణార్థ శిబిరాల వద్ద బాంబుల వర్షం కురిపించి ప్రాణాల తీసేందుకు ఇజ్రాయిల్ కారణమైందన్నారు.ఈ దుశ్చర్యను ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితి కూడా ఖండిస్తున్న భారత ప్రధాని నోరు విప్పకపోవడం దారుణం అన్నారు. దాడులను ఆపాలని ప్రపంచశాంతి నెలకొల్పాలని ఆకాంక్షిస్తూ భారత దేశం అమెరికాని, ఇజ్రాయిల్ ను హెచ్చరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో. సిపిఐ నాయకులు బి వాసు, సీపీఎం జిల్లాకమిటీ సభ్యులు రమణమ్మ,జగన్ మోహన్, రామమోహన్, నగర కమిటి నాయకుల రమణ , వెంకటేష్, ఆనంద్, తదితరవామపక్షాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల: గాజాపై ఇంజ్రాయిల్ దాడిని ఖండించాలని వామపక్ష నాయకులు కోరారు. నెల్లిమర్ల పట్టణ పరిధి మొయిద జంక్షన్ లో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నెల్లిమర్ల నియోజకవర్గ నాయకులు తాళాడ సన్నిబాబు, మండల నాయకులు మొయిద పాపారావు, సిపిఎం మండల నాయకులు కిల్లంపల్లి రామారావు మాట్లాడుతూ గాజాలోని చిన్న పిల్లలు , మహిళలు ఉన్న ఆసుపత్రిపై ఇజ్రాయిల్ క్షిపణ దాడులు చేసి మారణహోమం సృష్టించడం హేయమైన చర్య అన్నారు. అమెరికా తన పెత్తనం చెలాయించి చమురు నిక్షేపాల కోసం ఇజ్రాయిల్ ని ఉసిగొల్పుతుందని చెప్పారు. గాజాపై ఇజ్రాయిల్ దాడిని ప్రపంచ వ్యాప్తంగా ఖండిస్తున్నారని వెల్లడించారు.

ఇంటింటి కొళాయిల పేరిట ధ్వంసం చేసిన సీసీ రోడ్లు

- పైప్ లైన్లు కోసం తవ్విన మట్టి తొలగించని వైనం
- డ్రైనేజీల్లో మట్టిపడి కదలని మురికినీరు
- దోమలు మోత మోగిస్తున్నాయంటున్న ప్రజలు

విశాలాంధ్ర-వేపాడ: ప్రజల తాగునీటి సౌకర్యం కోసం ప్రభుత్వం జలజీవన మిషన్ పేరిట ఇంటింటి కొళాయిలు ఏర్పాటుచేయడం ఎంతైనా అభినందించదగ్గ విషయమే. తాగునీటి కోసం మహిళలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వైసీపీ ప్రభుత్వం ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేసే క్రమంలో గతంలో వేసిన సీసీరోడ్లను తవ్వి పైప్ లైన్ లు వేశారు. అంతవరకు బాగానే ఉంది. మండల కేంద్రం వేపాడలోని రెడ్డి వీధిలో ఇంటింటి కొళాయిలు వేసేందుకు సీసీ రోడ్డుకు రెండు పక్కల తవ్వి పైప్ లైన్లు వేశారు. తవ్విన మట్టిని తొలగించి యదావిధిగా సీసీ రోడ్డును సరి చేయకుండా విడిచిపెట్టడంతో ఆ మట్టి పక్కనగల డ్రైనేజిల్లో పడిపోవడంతో నిత్యం వాడు తున్న మురికినీరు ఎక్కడికక్కడే నిల్వ ఉండిపోయి దోమలకు నిలయంగా మారి అక్కడి ప్రజలకు నిద్రలేకుండా చేయడం అనారోగ్యానికి గురికావడం పరిపాటిగా మారింది. అలాగే ఇంటింటి కొళాయిల కోసం అన్ని ఏర్పాట్లు చేసిన ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు తాగునీరు మాత్రం ఇప్పటివరకు విడుదల చేయలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా పైప్ లైన్ కాంట్రాక్టర్ సీసీ రోడ్లను ధ్వంసం చేసి వెళ్లిపోయారు. వాటిని పంచాయతీ పాలకులు గాని సంబంధిత శాఖఅధికారులు గాని వాటి ఒంక కన్నెత్తయినా చూడలేదు. మరి ఈ ధ్వంసమైనసీసీ రోడ్లను ఎవరు సరి చేస్తారో, అక్కడి మట్టిని ఎపుడు తొలగిస్తారో తెలియక దోమల బాధ పడలేక అనేక గ్రామాల్లో ప్రజలు అవస్థలు పడుతున్నారనడంలో సందేహం లేదు.

స్థాపితం : 1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విజయనగరం మరియు పార్వతీపురం మన్యం జిల్లాలలో ఈ క్రింది మండలాల్లో కంట్రిబ్యూటర్లు కావలెను.
అర్హతలు : అభ్యర్థులు సమకాలీన అంశాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు కనీసం ఇంటర్ చదివి ఉండాలి.
విజయనగరం జిల్లాలో కావల్సిన ప్రాంతాలు :
బాడంగి, గజపతినగరం రూరల్, కొత్తవలస రూరల్ బొండపల్లి, విజయనగరం రూరల్/అర్బన్, విజయనగరం క్రైం, బొబ్బిలి రూరల్, రాజాం, రాజాం రూరల్, నెల్లిమర్ల రూరల్.
ఆసక్తిగల అభ్యర్థులు దిగువ నెంబర్‌కు సంప్రదించగలరు.
9618320716
పార్వతీపురం మన్యం జిల్లాలో కావల్సిన ప్రాంతాలు :
జియ్యమ్మవలస, సాలూరు టౌన్, వీరఘట్టం, భామిని బలిజపేట, పార్వతీపురం కలెక్టరేట్, పార్వతీపురం రూరల్
ఆసక్తిగల అభ్యర్థులు దిగువ నెంబర్‌కు సంప్రదించగలరు.
9441058743

పార్వతీపురం మన్యం

సోమవారం స్పందన కార్యక్రమం రద్దు

విశాలాంధ్ర-పార్వతీపురం: సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం (స్పందన కార్యక్రమం) కార్యక్రమాన్ని దీపావళి పండుగ దృష్ట్యా రద్దుచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. దీన్ని జిల్లాలోని ప్రజలు,అధికారులు గమనించాలని ఈ ప్రకటనలో కోరారు.

బోగస్ ధ్రువపత్రాల కేసులు త్వరితగతిన విచారణ

ఐటిడిఏ పిఓ కల్పనా కుమారి

విశాలాంధ్ర-సీతంపేట: బోగస్ ధ్రువపత్రాలకు సంబంధించిన కేసులను ఐటిడిఏ పీవో కల్పన కుమారి శుక్రవారం విచారించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులు, కేసులను ఎదుర్కొంటున్న వారిని విచారించారు. వారి వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించారు. మరిన్ని ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు. అదే విధంగా కేసులకు సంబంధించిన వారి కులానికి, చదువుకు సంబంధించిన ధ్రువపత్రాలను సంబంధిత తహసీల్దార్, పాఠశాల హెచ్ఎంల ద్వారా తెప్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రోసిరెడ్డి, డీడీ మంగవేణి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

15 నుండి విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను షెడ్యూల్ తెగల ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 15వ తేదీ నుంచి విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నోడల్ అదికారిగా జిల్లా పంచాయతీ అధికారిని నియమించడం జరిగిందని, యాత్రకు సంబంధించి రూపొందించిన షెడ్యూలు ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. పార్వతీపురం ఐ.టి.డి.ఎ. పరిధిలో గుమ్మలక్ష్మీపురం మండలంలో 27 గ్రామపంచాయతీలలో నవంబరు 15 నుండి 30వ తేదీవరకు, కురుపాం మండలంలో 23 గ్రామ పంచాయ తీలలో డిశంబరు 1 నుండి 15వ తేదీవరకు , సీతంపేట ఐటిడిఎ పరిధిలో సీతంపేట మండలంనందు 53 గ్రామపంచాయతీలలో నవంబరు 15వ తేదీ నుండి డిశంబరు 16వ తేదీవరకు షెడ్యూలు ప్రకారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన, సురక్ష బీమా యోజన, పోషన్ శక్తి నిర్మాన్ అభియాన్, జన్ ధన్ యోజన, చేతి వృత్తి దారులకు తదితర పథకాలపై రోజుకు రెండు పంచాయితీల్లో ప్రచార వాహనంతో చిత్ర ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాలలో అమలు చేస్తున్న కార్యక్రమాలపై విశేష ప్రచారం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను సమీకరించడం, అవగాహన కల్పించడం జరుగుతుందని, వివిధ పథకాల కింద అర్హులై ఉండి ప్రయోజనం పొందని వారిని గుర్తించి వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జిల్లా నోడల్ అదికారిగా, జిల్లా వైద్య అధికారి, జిల్లా సప్లయి అధికారి, డి.ఆర్.డి.ఎ. ప్రోజెక్టు డైరెక్టరు, హౌసింగు ప్రోజెక్టు అధికారి, పరిశ్రమలశాఖ జనరల్ మేనేజరు, జిల్లా వ్యవసాయఅధికారి, జిల్లా ఉద్యానఅధికారి, జిల్లా మత్స్యఅధికారి, ఐ.సి.డి.ఎస్. ప్రోజెక్టు అధికారి, గ్రామీణ నీటి సరఫరా సూపరింటెండెంటు ఇంజనీరు పాల్గొని వారి శాఖల పరిధిలో జరుగుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల గూర్చి ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు.

టిడిపి నాయకులు నల్ల బెలూన్లతో నిరసన

విశాలాంధ్ర-పార్వతీపురం: బస్‌యాత్రకు ఎదురుగా నిరసనకు సిద్ధం అవుతున్న దృష్ట్యా నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బోనెల విజయ్ చంద్ర,మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు నియోజకవర్గంలోని టిడిపి నాయకులను, శ్రేణులను శుక్రవారం పార్వతీపురం పోలీసులు ముందస్తు హౌస్ అరెస్టు చేశారు. సాయంత్రం పార్వతీపురం బస్‌యాత్ర విచ్చేసిన సమయంలో టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి విజయ్‌చంద్ర ఇంటిముందు నల్ల బెలూన్లు ఎగురవేసి నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారిని రోడ్డుపైకి రాకుండా పోలీసులు, స్పెషల్ పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

తప్పులు లేని ఓటరు జాబితా లక్ష్యం కావాలి : ఐటీడీఏ పీఓ

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో తప్పులు లేని ఓటరు జాబితా లక్ష్యం కావాలని పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మక్కువ మండలంలో శుక్రవారం పర్యటించిన ప్రాజెక్టు అధికారి ఓటరు నమోదు అధికారులు, బిఎల్ఓ లతో సమావేశం నిర్వహించారు. అక్టోబరు 27న ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేయడం జరిగిందని, ముసాయిదా ఓటరు జాబితాపై క్లైములు, అభ్యంతరాలను డిసెంబరు 9 వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. డిసెంబరు 26 నాటికి వాటిని పరిష్కరించడం జరుగుతుందని, 2024 జనవరి 5న తుది జాబితా ప్రచురణ సిద్ధం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం రోజుల్లో పోలింగ్ కేంద్రాలు వద్ద బూత్ స్థాయి అధికారులు ఉండాలని ఆయన పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారులు వద్ద ఫారం - 6, ఫారం - 7, ఫారం - 8 అందుబాటులో ఉండాలని ఆయన చెప్పారు. ఒకేసారి పెద్ద ఎత్తున ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించరాదని స్పష్టం చేశారు. ఫారం - 7పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. డిసెంబరు 2,3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బూత్ స్థాయి అధికారులు ఓటరు నమోదు అంశంలో పక్కాగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ డిఇ సోమేశ్వర రావు, ఏఈ సింహాచలం ఏపీవో ఈశ్వరమ్మ హౌసింగ్ సిబ్బంది తహశీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం సామాజిక సాధికారిత యాత్రకు అనూహ్య స్పందన

- 30 వేలమందికి పైగా వైసీపీ అభిమానులు హాజరు
- అన్నిరంగాల అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం: మంత్రులు ధర్మాన, బూడి, రాజన్నదొరలు





విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాల అభివృద్ధికి చేసిన విజయాలను, అభివృద్ధి, సంక్షేమం గూర్చి తెలియజేయడమే సామాజిక సాధికారిత యాత్ర ప్రధానలక్ష్యమని, దీంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి వైఎస్సార్సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని ఉపముఖ్యమంత్రిలు, రాష్ట్రపంచాయతీ రాజ్ శాఖమంత్రి బూడి ముత్యాల నాయుడు,రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖమంత్రి పి.రాజన్నదొర, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావులు తెలిపారు, శుక్రవారం పార్వతీపురం నియోజక వర్గంలో పార్వతీపురం ఎమ్మెల్యే అలజింగి జోగారావు అధ్యక్షతన సామాజిక సాధికారిత యాత్రకు బస్ యాత్ర జరిగింది సీతానగరం మండలంలోని లచ్చయ్య పేట నుండి బస్‌యాత్ర వైఎస్సార్సీపీ అభిమానులు,కార్యకర్తలు, నాయకులతో ప్రారంభం జరిగి 500మంది ద్విచక్ర వాహనాలతో అడుగడుగునా పెద్ద ఎత్తున మహిళలు,అభిమానులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.పార్వతీపురంలో జరిగిన బస్ యాత్రకు అనూహ్య స్పందన వచ్చింది. దాదాపు 30వేల మందికి పైగా వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అంబేద్కర్, పూలే, కొమరం భీమ్, అల్లూరి సీతారామరాజు ఆశయాలకు అనుగుణంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు మాటలు చెప్పగా నేడు చేతలద్వారా అభివృద్ధిచేస్తున్న ఘనత వైఎస్సార్సీపీకే దక్కుతుందన్నారు. ఈప్రాంతప్రజల కలయిన పార్వతీపురం మన్యం జిల్లాను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి మేలు మరువలేనిదని తెలిపారు. పార్వతీపురంలో సామాజిక సాధికారిత యాత్ర లక్ష్యాలను, ప్రతిపక్ష పార్టీల తీరుపై, టీడీపి అదినేత చంద్రబాబు నాయుడుపై విరుచుకు పడ్డారు.ఎన్నడూ అధికారం చూడని వర్గాలకు సీఎం జగన్ పదవులు ఇచ్చారని తెలిపారు.టీడీపీలో డబ్బున్నవారు, పెత్తందార్లు మాత్రమే పదవులు అనుభవించారన్నారు. రాష్ట్రాన్ని అధహపాతానికి తీసుకొని వెళ్లిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో కల్లబొల్లి కబుర్లు చెప్పి టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడు ఓటు అడిగేందుకు వచ్చేం దుకు ప్రయత్నాలు చేస్తున్నారని, టీడీపి మాటలు నమ్మి ఓటు వేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. వైఎస్సార్సీపీ అభివృద్ధిని చూపి రానున్న ఎన్నికలలో రెండో సారి వైఎస్ జగన్మోహన్రెడ్డిని సీఎంగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త, టీటీడీ పాలక మండలి అధ్యక్షుడు వై వి సుబ్బారెడ్డి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, అరకు, విజయనగరం ఎంపీలు గొడ్డేటి మాధవి,బెల్లాన చంద్రశేఖర్, జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు పరీక్షిత్ రాజు,ఎమ్మెల్యేలు అలజింగి జోగారావు, పాముల పుష్పాశ్రీవాణి, విశ్వాసరాయి కళావతి, శంబంగి వెంకట చినఅప్పల నాయుడు, ఎస్సీ కమిషన్ సభ్యురాలు ఎస్ జయమణి, ఎమ్మెల్సీపాలవలస శ్రీకాంత్, రాష్ట్ర కాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్ స్వాతి రాణీ,దాసరి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ రమాదేవి, నియోజకవర్గం పరిశీలకులు శోభా హైమావతి, మాజీ జెడ్పీ చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, పార్వతీపురం నియోజక వర్గ నాయకులు బోను గౌరీశ్వరి, ఇందుపూరు గున్నేష్, కొండపల్లి రుక్మిణీ,బాలకృష్ణ, మంత్రి రవికుమార్, మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, బొమ్మి రమేష్, భాగ్యశ్రీ, వానపల్లి, శంకరరావు,, మజ్జి నాగమణి, అలజింగి రవికుమార్, పి మురళి కృష్ణ,బొంగు చిట్టి రాజు, బలగ శ్రీరాములు,బాబ్జి, పార్వతీపురం పురపాలక సంఘం, గ్రామీణ,బలిజిపేట మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. బస్‌యాత్ర శతశాతం విజయవంతం కావడంతో ఎమ్మెల్యే జోగారావు నియోజకవర్గ ప్రజానీకానికి, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మహిళలకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

PARVATHIPURAM MUNICIPALITY
e.PROCUREMENT TENDER NOTICE

S.No.	NIT .No.	No. of works	Total Estimate Amount
1.	Tender No.8/2023-24 (15th FC Grant, GGMP Grant and SFC Grant and Swachandhra Corporation)	7 Works	Rs. 47.31 Lakhs
	Total:	7 Works	Rs. 47.31 Lakhs

For further details visit : For all details visit site www.apeprocurement.gov.in

Sd/- J. Rama Appalanaidu
Commissioner,
Parvathipuram Municipality

జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పలువురికి అందజేసిన మేయర్, డిప్యూటీ మేయర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని కొత్తపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అరకాలగెడ్డ వీధి పాఠశాలలోను జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పాల్గొన్నారు. ఆయా కేంద్రాలకు చేరుకుని ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన మందులు సరిపడా ఉన్నాయా లేదా అని గమనించారు. వైద్య పరీక్షలు ఏ విధంగా చేస్తున్నారు, అనంతరం రోగులకు ఇచ్చే సూచనలు సలహాలపై వైద్య సిబ్బంది ఏవిధంగా వివరిస్తున్నారో క్షుణ్ణంగా పరిశీలించారు. శిబిరాలు వద్ద స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహారాల స్టాల్స్ ను పరిశీలించారు. బాలామృతంతో చేసిన పదార్థాలను గమనించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పలువురికి అందజేశారు. అనంతరం మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. పేద వర్గాలకు చెందినవారు సాధారణంగా ఆరోగ్యం పట్ల అంత శ్రద్ధ వహించరని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా ఇవ్వాలన్నదే జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని అన్నారు.

ఇప్పటివరకు నగరంలో 18 వేలకు పైబడి ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు చేరుకోవడం విశేషం అన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ ప్రవేశపెడితే జగన్మోహన్ రెడ్డి మరో ముందడుగు వేసి ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహించి అవసరమైన వారికి చికిత్సలు చేయించేందుకు కూడా సిద్ధమవుతున్నారని అన్నారు. విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న ఆయన ఇప్పటికే విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. వైద్య పరంగా కూడా ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నదే అతని అభిమతమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ ప్రసాదరావు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు పట్టా ఆదిలక్ష్మి, కనకల నాగవల్లి, వైసిపి నాయకులు తోనంగి జగన్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన వైసిపికే సాధ్యం

ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

విశాలాంధ్ర-నెల్లిమర్ల : సంక్షేమ పాలన వైసిపికే సాధ్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి 3, 4 వార్డులు పాకీపేట, రెల్లివీధిలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు వరద పారించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంక్షేమ పథకాల ఫలాలను పొందారని చెప్పారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైసిపికి పట్టం కట్టాలని కోరారు. పారదర్శక పాలన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ బంగారు సరోజిని, నగరపంచాయతీ వైసిపి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, కౌన్సిలర్లు చిక్కాల సంతోష్ కుమార్, మొయిద శ్రీనివాసరావు, వార్డు కన్వీనర్ బూర సత్యనారాయణ, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, వైసిపి జిల్లా కార్యదర్శి గంటా సతీష్, కార్పొరేషన్ డైరెక్టర్లు మద్దిల వాసు, జనా ప్రసాద్, నౌపాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చెకుముకి పోటీలు నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం: ఆంధ్రప్రదేశ్ జనవిజ్ఞానవేదిక ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టు పోటీలు సర్వశిరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక పార్వతీపురం సీనియర్ సభ్యులు నల్లా బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించగా,ఈ చెకుముకి ప్రశ్న పత్రాలను పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మరిశర్ల వెంకటి నాయుడు ఆవిష్కరించారు. సమాజం కోసం సైన్స్ అనే నినాదంతో పనిచేస్తున్న జనవిజ్ఞానవేదికను ప్రశంసించారు. ఈపరీక్షలో 8 నుండి 10తరగతి వరకు 112 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటనాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురుషోత్తం, రమేష్, మురళి, బి.వి. పట్నాయక్ లుపాల్గొన్నారు.

టీడీపీ ఇంచార్జిను అదుపులోకి తీసుకున్న పోలీసులు

విశాలాంధ్ర-పార్వతీపురం: వైయస్సార్సీపీ శుక్రవారం తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలో నిరసన కార్యక్రమాలు చేస్తారని, నల్లబెలూన్లను వదులుతారన్న ముందస్తు జాగ్రత్తచర్యలో భాగంగా టీడీపీ నియోజక వర్గం ఇంచార్జి బోనెల విజయ చంద్ర తదితర టిడిపి నాయకులను రూరల్ ఎస్సై సింహాచలం ఆధ్వర్యంలో గృహనిర్బంధం చేశారు.

ధాన్యం కొనుగోలు వాహనాలకు జిపిఎస్ తప్పనిసరి

విశాలాంధ్ర-సీతానగరం: ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించే వాహనాలకు జీపిఎస్ పరికరాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వర ప్రసాద్ తెలిపారు .శు క్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎన్వీ రమణ, ఏఓ అవినాష్ తో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ జీపిఎస్ ఉంటేనే వాహనాలకు రిజిస్ట్రేషన్ చెయ్యడం అవుతుం దన్నారు. వాహనాలకు ఈ పరికరం ఏర్పాటుకు రూ 2600/- ఖర్చవుతుందన్నారు.ఈ పరికరం ఏర్పాటు చేయుటకు టెక్నీషియన్ & సంగీత్ కుమార్ 7981454324 అందుబాటులో ఉంటారని తెలిపారు.కావున వాహన యజమానులు ఈజీపిఎస్ చేయించుకోవాలని కోరారు.

మెగా పశు వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: శుక్రవారం చీపురుపల్లి నియోజక వర్గం పేరిపి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పశు వైద్య శిబిరాన్ని విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీపురు పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఇప్పిలి వెంకట నరసమ్మ, జెడ్పిటిసి గౌరవ వలిరెడ్డి శిరీష, పేరిపి సర్పంచ్ కొరాడ వృష్ణి, పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, కరిమజ్జి శ్రీనివాస నాయుడు, మీసాల వెంకట రమణ,కొమ్ము చిరంజీవి కొరాడ నారాయణ రావు, చీపురుపల్లి మండల ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిక చేసిన పనులను ప్రజోపయోగంగా చేపట్టండి

సింగరాయి సర్పంచ్ నిరుజోగి వెంకటరావు

విశాలాంధ్ర-వేపాడ: ఉపాధి హామీ పథకంలో ఎంపిక చేసిన పనులను ప్రజోపయోగంగా చేపట్టాలని గ్రామ సర్పంచ్ నిరుజోగి వెంకట రావు అన్నారు. మండలంలోని సింగరాయి గ్రామంలో ఉపాధి హామీ పనుల ఆమోదానికి శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఉపాధికోసం ఉపాధి హామీ పథకంలో పనులు కల్పిస్తున్న నేపథ్యంలో కూలీని గిట్టుబాటు చేసుకోవడం ద్వారా మెరుగైన ఉపాధి పొందవచ్చన్నారు.ఉపాధి కార్డులు ఉన్నవారు మాత్రమే పనులకు వెళ్లాలని చిన్న పిల్లలను పనిలోకి పంపరాదన్నారు. ఈ గ్రామసభలో ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు గణేష్, పంచాయతీ కార్యదర్శి కన్నంనాయుడు, క్షేత్ర సహాయకులు అప్పలనాయుడు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ఉపాధి కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో తాగునీటి కొరత తీరింది

విశాలాంధ్ర-జామి: మండలంలోని భీమసింగి చక్కెర కర్మాగారం ఆవరణలో నడుస్తోన్న శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంతంలో తాగునీటి కొరతగా ఉందని గుర్తించి స్థానిక పంచాయతీ పాలక వర్గం మండల పాలక వర్గం దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన జెడ్పిటిసి గొర్లె సరయు జెడ్పి నిధులను రూ.2లక్షలు మంజూరు చేయించారు. ఈనిధులతో శుక్రవారం బోరును స్థానిక కళ్యాణమండపం ఎదురుగా తీయించారు. ఈకార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పిన్నింటి ఆదిలక్ష్మి, మండల వైసిపి యువజన విభాగం అధ్యక్షుడు పిన్నింటి రవికుమార్లు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి ప్రతినిధి కంది నరసింహారావు, జిల్లా వైసిపి నేత తోట మధు, ఆలయ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

నవోదయలో కృషిస్కూల్ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-సీతానగరం: నవోదయ ఎంట్రన్స్ మొదవ జాబితా ఫలితాలు విడుదలలో గెడ్డలుప్పి కూడలిలోఉన్న కృషి విద్యానికేతన్ విద్యార్థి సేపేన 6వ తరగతికి ఇషాంత్ ఎంపికయ్యారు. చిన్నారి సేపేన ఇషాంత్ కు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు. సీతానగరం మండల కేంద్రానికి చెందిన సేపేన వెంకటసతీష్ కుమార్ అబ్బాయికి సీటురావడంతో సీతానగరం తల్లిదండ్రులు కూడా అభినందించారు. ఈవిద్యాసంవత్సరంలో తమస్కూల్ నుండి సీట్లు సాధించడంతో పాటు గతకొన్నేళ్లుగా ఎక్కువ నవోదయ సీట్లను కృషి విద్యానికేతన్ పొందినట్లు కరస్పాండెంట్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తెలిపారు.ఈస్కూల్లో తమ సంస్థ 16మంది ఎంపికైనట్లు తెలిపారు.

5 లీటర్ల నాటుసారా తో మహిళ అరెస్ట్

విశాలాంధ్ర-బొబ్బిలి: స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్, రాము భద్రపురం మండలం కోట శిర్లాం గ్రామానికి చెందిన సీర అప్పలకొండ అను మహిళ 05 లీటర్లు నాటుసారా రవాణా చేస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి రిమాండ్ విధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సిఐ జై భీమ్ ఎవరైనా నాటుసారా విక్రయిస్తే 9440902372 కు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. ఈ దాడుల్లో సిబ్బంది హెచ్సీమాధవి దేవి, చంద్రప్రసాద్, ఆదినారాయణ, జయరాం నాయుడు,సర్వేశ్వ రావు పాల్గొన్నారు.

రైతు కంట కన్నీరు - పాలకులు పట్టించుకోరు

పంట నష్టాలకు గురైన రైతుల గగ్గోలు

నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్

విశాలాంధ్ర-వేపాడ: వ్యవసాయ రైతులు ఆరు గాలం కష్టించి పెట్టు బడులు పెట్టి పండించిన వరి పంట వర్షాభావం వల్ల పంట పూర్తి గా ఎండి పోవడంతో రైతన్నల కంట కన్నీరు కారుతోంది. నిజానికి మండలం లోని అన్ని గ్రామాలలో అధికశాతం వరి పంట పూర్తిగా ఎండిపోయింది. అక్కడక్కడ నీటివనరులు లభ్యమైన చోట్ల మాత్రం పంట పండింది. రాత్రి పగలు నిద్రాహారాలు మాని చిన్నపాటి నీటి ఇంజన్లతో చెరువుల్లోను, గెడ్డలోనూ గల మిగులు జలాలను తోడి పంటను రక్షించు కునేందుకు చేసిన ప్రయత్నాల వల్ల అక్కడక్కడ కొద్దో గొప్పో వరి పండింది తప్ప మిగిలిన అన్ని చోట్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. దాంతో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా, ప్రతి పక్ష పార్టీలు కూడా రైతుల తరుపున పోరాటం చేస్తున్నా, మండల మాలమహానాడు తరుపున ప్రభుత్వానికి నివేదిస్తున్నా వైసిపిప్రభుత్వం గాని ప్రజాప్రతినిధులు గాని పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రజాందోళనకు ప్రభుత్వం స్పందించి పంటనష్టాలను గుర్తించేందుకు అధికారులను వ్యవసాయ క్షేత్రాలకు పంపి సర్వే చేయించాలి. ఎక్కడెక్కడ ఎవరెవరి పంటపొలాలు దెబ్బతిన్నాయి, ఎవరెవరి పంట బాగా పండింది అన్న నివేదిక తెప్పించుకుని కనీసం జరిగిన పంట నష్టానికైనా నష్టపరిహారం చెల్లించేలా చర్యలు చేపట్టాలి. సంక్షేమ పథకాలు అందించడం ఎంత అవసరమో అవసర సంక్షోభాన్ని గుర్తించి అన్నదాతలను ఆదుకోవడం కూడా అంతే అవసరమని పాలకులు గుర్తించాలి. రైతుల కంట కారుతున్న కన్నీటిని పాలకులు తుడవాలి. అటువంటి ప్రభుత్వాలు కలకాలం అధికారంలో ఉండగలుగుతాయి. దానిని పాలకులు గుర్తించగలగాలి. ప్రతి దానిని రాజకీయకోణంలో చూడకుండా అన్న దాతలను ఇబ్బోకంగా ఆదుకోగలగాలి. లేకుంటే అన్నదాతల ఆగ్రహానికి గురి కాక తప్పదని గ్రహించగలగాలి.

ప్రభుత్వం పంట నష్టాలను గుర్తించాలి

ప్రభుత్వం తక్షణమే పంట నష్టాలను గుర్తించి రైతులను ఆదుకోవాలి. కరువు మండలంగా ప్రకటించడమే కాకుండా పోయిన పంటలను గుర్తించి ఎకరాకు రూ.50వేలు చొప్పున పంట నష్ట పరిహారం చెల్లించాలి. వెంటనే వ్యవసాయ అధికారులను పొలాల వద్దకు పంపి సర్వే చేయించి బాధిత రైతులనైనా ఆదుకోవాలి. ఈ ఏడాది వరి రైతు పూర్తిగా కుదేలు అయిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం అండగా నిలవాలని వేపాడకు చెందిన రైతు శానాపతి దేముళ్ళు డిమాండ్ చేశారు.

- శానాపతి దేముళ్ళు, రైతు వేపాడ గ్రామం

మన్యం జిల్లాలో మెరుగైన విద్యా, వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయాలి : పిడిఎస్ఓ

విశాలాంధ్ర-బెలగాం: ఆదివాసి విద్యార్థుల నడుస్తున్న స్థానిక బెలగాం గిరిజన భవనంలో శుక్రవారం పిడిఎస్ఓ జిల్లా కన్వీనర్ కె. సోమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఆదివాసి ప్రాంతమైన పార్వతీపురం మన్యం జిల్లాలో మెరుగైన విద్యా, వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అటవీ సంరక్షణ చట్టాలు -2023 రద్దు చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ప్రధాన వక్తగా విచ్చేసినటువంటి ప్రజా రచయిత, కవి గంటేడ గౌర్నాయుడు మాస్టారు మాట్లాడుతూ ఈరోజు విద్యార్థులకు రాజకీయాలు అవసరం లేదని వాళ్ళు కేవలం చదువుకు పరిమిత మయితే చాలు అనే విధంగా మాట్లాడుతున్నారని రేపు ఈ సమాజాన్ని నడిపించాల్సింది విద్యార్థులేనని కాబట్టి విద్యార్థులు కచ్చితంగా రాజకీయాల గురించి తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు ఉపాధి అవకాశాల కోసం పోరాడాలని, ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని, ఇప్పుడు పర్యావరణానికి నష్టం కలిగిస్తున్న ఈ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నేడు అటవీ సంరక్షణ పేరుతో పర్యావరణ నష్టం కలి గించే, గిరిజనులను అడవుల నుంచి గెంటివేసే చట్టాలను చేస్తుందని దీనివలన అమాయకమైన ప్రజలు నిర్వాశ్రయులు అవుతున్నారని అలాంటి గిరిజనులకు అండగా మనం నిలబడాలని రేపు ఈ చట్టాలు అమలైతే ఈ ప్రాంతంలో ఉన్న బాక్సైట్ వంటి ఖనిజ సంపదలకు కూడా నష్టం వాటిల్లుతుందని ఒక్కసారి ఈ ప్రాంతంలో ఉన్న ఖనిజాలను తవ్వితే నేల నీటిని పీల్చుకునే స్వభావాన్ని కోల్పోయి ఈ ప్రాంతమంతా ఎడారిగా మారుతుందని కావున ప్రతి విద్యార్థి కూడా ఈ చట్టాల యొక్క నష్టాన్ని గుర్తించి పోరాడాలని పిలుపునిచ్చారు. పిడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. భాస్కరరావు మాట్లాడుతూ ఈరోజు విద్యార్థులు చెడు సంస్కృతికి, చెడు ప్రభావాలకు లోనైపోతున్నారని వాటిని అధిగమించి విద్యార్థులు ముందడుగు వేయాలని కూడా పోరాటంలోకి కదలాలని విద్యార్థులను చైతన్యవంతం చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు 100 మంది హాజరయ్యారు కళాకారులు విద్యార్థి ఉద్యమ పాటలు ఆలపించారు.

వంద రోజులు పూర్తి చేసుకున్న అన్న క్యాంటీన్ ఉచిత భోజనాలు : కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు ఉచిత భోజనాల కార్యక్రమం ఏర్పాటు చేసి శుక్రవారం నాటికి వంద రోజులు పూర్తయ్యాయని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చాలని పట్టణంలో పెట్టాలన్న ఆశయంతోనే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి ప్రతిరోజు వందలాది మందికి భోజనాలు అందజేస్తుండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారం అందజేస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తలు, తెలుగు మహిళలు నమస్కరిస్తు కేక్ కట్ చేసి అందరికీ తినిపించారు. ఈ సందర్భంగా ప్రతీ పేదవాడికి కడుపునిండా పెద్దఎత్తున భోజనం అందించి, కోళ్ల దంపతులు పేదల పాలిట అన్నదాతగా దీవెనలు అందుకుంటున్నారని నేతలు కొనియాడారు. కాగా తెలుగుదేశం పార్టీ హయాం లో పేదల ఆకలి తీర్చిన అన్న క్యాంటీన్లను జగనరాకుదనే వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్నింటిని మూసివేసి, పేదల ఉసురు పోసుకున్నారని నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి విమర్శించారు. అందువలన నిరుపేదల ఆకలి బాధ తీర్చేందుకు తన సొంత నిధులతో శృంగవరపుకోట నియోజకవర్గ కేంద్రంలో అన్న క్యాంటీన్ ఆరంభించామని చెప్పారు. మూడు నెలల పది రోజుల కాలంలో వేలమంది పేదవారి ఆకలి తీర్చిన అన్న క్యాంటీన్ నిర్వహణకు విరాళాలు ఇచ్చిన దాతలు, ప్రతీ రోజు బాధ్యతగా చూస్తోన్న వాలంటీర్లు, రుచికరమైన భోజనం అందిస్తున్న క్యాటరింగ్ యాజమాన్యం వారికీ, సహకరిస్తున్న తెలుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు పేరుపేరునా కోళ్ల దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అభ్యర్థి శీశెట్టి అరుణ, మాజీ వార్డు మెంబర్ పొట్టూరు ధనలక్ష్మి, తెలుగుమహిళలు పొలిమేర లక్ష్మి, బొంగంగి జ్యోతి, సంధ్య, చక్కా వాసవి, శ్రీనాధు వెంకన్నబాబు, రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), విశాఖ టీడీపీ పార్లమెంటరీ వెలమ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జునరావు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు లెంక శ్రీను, యూనిట్ ఇంఛార్జ్ గొంప దుర్గా ఉమేష్, క్లస్టర్ ఇంఛార్జ్ %ం% విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాస్, క్లస్టర్ ఇంఛార్జ్ %ం% మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, యూనిట్ ఇంఛార్జ్ %ం% మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, ఎస్.కోట పట్టణ పార్టీ అధ్యక్షులు కోనేడం మల్లేశ్వరరావు, రాష్ట్ర బిటీడీపీ కార్యదర్శి చక్కా కిరణ్ కుమార్, నియోజకవర్గ బిటీడీపీ కార్యదర్శి ఆనకాపల్లి చెల్లయ్య, ఎస్.కోట పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), ఎస్.కోట మండల బిటీడీపీ అధ్యక్షులు గనివాడ బంగారు నాయుడు, యూనిట్ ఇంఛార్జ్, తిమిడి గ్రామ పార్టీ అధ్యక్షులు రాయవరపు రవి శంకర్, యువత పెదగాడ రాజు, ఎన్.టి.ఆర్, శీశెట్టి మోహన్ కుమార్, వాకాడ చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి ప్రజలకు తీవ్ర అన్యాయం



విశాలాంధ్ర-గుర్ల: ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని విజయనగరం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం గుర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల స్థాయి కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం పై కార్యకర్తలు ఇంటింటికి దిశా నిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో ప్రతి 30 ఇళ్లకు ఒక్కరొకరు వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రజలకు అందించిన పథకాలు కొత్త పథకాలు వాటి గురించి వివరించాలన్నారు. రానున్న ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని చెప్పాలన్నారు. ప్రస్తుతం ఉన్న పార్టీ కేసులు అక్రమాలు అన్యాయాలు వాటి గురించి కూడా ప్రజలకు వివరించాలన్నారు. అక్రమంగా చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేసిన విషయాలు కూడా ప్రజలకు గుర్తు చేయాలన్నారు. తాము అధికా రులకు వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మరింత రెట్టింపు ఇవ్వడం జరుగుతుందని చెప్పాలన్నారు. వాటర్ చేర్పులు మార్పులు కూడా నక్రమంగా చూసే విధంగా చూడాలన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి వెన్నె సన్యాసినాయుడు అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ మహేశ్వర రావు జిల్లా కార్యవర్గ సభ్యులు కిరణ్ బాబు,కనిమరక కృష్ణ, కిలారి సూర్యనారాయణ ,జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు దుర్గాని కోటేశ్వరరావు ,మండల ప్రధాన కార్యదర్శి పిల్ల అప్పలనాయుడు, జిల్లా కార్యదర్శి గోర్లె రాము నాయుడు ,దాసరి శివప్రసాద్, సన్యాసినాయుడు చీపురుపల్లి సోషల్ మీడియా కన్వీనర్ నాగులపల్లి నారాయణరావు,వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించాం ఆదరించండి

లబ్ధిదారులతో ముఖాముఖిలో ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర-మెంటాడ: మండల కేంద్రం మెంటాడ సంతతోట ఆవరణలో వైసిపి మండల అధ్యక్షులు రాయిపల్లి రామారావు ఆధ్వర్యంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు వైసిపి జెండాను ఆవిష్కరించి లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం మొదలు పెట్టారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుండి బడుగు బలహీన వర్గాలు దళితులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందించారని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాయిపల్లి రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధిదారులకు పథకాలు నేరుగా చేరవేస్తున్నట్లు చెప్పారు. మెంటాడ గ్రామానికి రూ.37 కోట్లతో పలు అభివృద్ధి పథకాల కోసం నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసుకోగలిగామన్నారు. అర్హత కలిగియున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి ఏదో ఒక విధంగా ప్రత్యక్షంగా పరోక్షంగాపథకాలు జగన్మోహన్ రెడ్డి అందజేశారని సందర్భంగా గుర్తుచేశారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం కావాలని పార్టీ ప్రచార కార్యదర్శి సచివాలయ కన్వీనర్ కనిమేరక త్రినాథ్ అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేగిడి రాంబాబు, మాజీ సర్పంచ్ పాండ్రంకి సన్యాసిరావు ,పార్టీ సీనియర్ నాయకులు సిరిశెట్టి నారాయణరావు, గుంట్రెటి అప్పలనాయుడు, రెడ్డి రాజునాయుడు, దంతులూరి చిన్నాపల్లి అప్పలనాయుడు, పతి వాడ విశ్వేశ్వరరావు పొట్టంగి అచ్యుత, పాండ్రంకి గౌరినాయుడు, గ్రామవాలంటీర్లు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రామతీర్థంలో చెకుముకి పోటీలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల మండలం రామతీర్థం జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలు శు క్రవారం నిర్వహించారు. సమగ్ర శిక్ష సహకారంతో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు సైన్స్ పై వ్యాసరచన పోటీలు నిర్వ హించారు. ఈ పోటీలలో 8,9,10వ తరగతి నుంచి 78 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 8వ తరగతిలో ఇ వనిత్ కుమార్,9వ తరగతి నుంచి ఆర్ జ్ఞానేశ్వరరావు, 10వ తరగతి నుంచి పి ఉదయ్ కిరణ్ విజేతగా నిలిచారు. ఈ పోటీలకు పర్యవేక్షకులుగా బి.మధుకుమార్, కె.కుమార స్వామి వ్యవహరించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు మండల స్థాయి పోటీలలో పాల్గొంటారని హెచ్ ఎం ఎఆర్ఎల్ శాస్త్రి తెలిపారు.

మళ్ళీ జగనే సీఎం కావాలి : ఎంపిపి దొగ్గ

విశాలాంధ్ర-వేపాడ: నాడు టిడిపి ప్రభుత్వం ధనవం తులకు అండగా నిలిస్తే నేడు వైసిపి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తూ సంక్షేమ ఫలాలు అందిస్తున్న సీఎం జగన్నే మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఎంపిపి దొగ్గ సత్యవంతుడు కోరారు. మండలంలోని బొద్దాం పంచాయతీ కార్యాలయం వద్ద సంక్షేమ పథకాల డిజిటల్ డిస్ ప్లే బోర్డును శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో ఎంపిపి మాట్లాడుతూ జగన్ సీఎం అయిన తర్వాత బొద్దాం గ్రామంలో సుమారు 21కోట్ల రూపాయల సంక్షేమ ఫలాలను అందించిన ఘనత జగన్ కే దక్కు తుందన్నారు. జెడ్పీటీసీ సభ్యులు ఎస్ అప్పారావు మాట్లాడుతూ మరో ఐదేళ్ళ పాలన జరగాలంటే రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని మరలా జగన్ గెలిపిస్తే ఇప్పటి పథకాలు అన్ని కొనసాగుతాయన్నారు. పంచాయతీ రాజ్ జోనల్ ఇంచార్జి మెరుపుల సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ కు మళ్ళీ జగనే ఎందుకు కావాలి అన్న అంశాలను కూలంకుషంగా గ్రామ ప్రజలకు వివరించారు.అనంతరం నాలుగురోడ్ల కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల వైసిపి అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు గ్రామంలోనే పల్లె నిద్రచేసారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పట్నాయక్, ఈఓపిఆర్డీ ఉమ, వైస్ఎంపీపీ క్రాంతికుమార్, ఏపీఎం రొంగలి శ్రీనివాసరావు, ఉపాధి హామీ ఏపీఓ అలివేలమ్మ,సర్పంచ్ రామసత్యవతి,ఎంపీటీసీ పిల్లా లక్ష్మి, నాయకులు జనపరెడ్డి హరిబాబు, జనపరెడ్డి జగ్గారావు, దుల్ల కుమారి, దుల్ల మహేష్, ఎర్రా సన్యాసిరావు, టీవీ రమణ, నాగిరెడ్డి కనకరాజు,సన్యపూడి వెంకటరావు, ఎం వెంకటరావు,ద్వారపూడి గంగునాయుడు, ఉగ్గిన శ్రీను, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

టెంకాయ కొట్టడమే టీడీపీ అభివృద్ధా ?.... పనులు పూర్తిచేయడం వీడిక రాజన్న నైజం...

- ప్రజాక్షేత్రంలో ఒకసారి కూడా గెలవని సంధ్యారాణి స్పీకర్, మంత్రులను విమర్శించడం హాస్యాస్పదం
- టికెట్కై తప్పుడు మాటలు తగదు
- మీపై నమ్మకం లేకే ఎన్ఆర్బి కోసం వెతుకులాట...

మండల వైకాపా నాయకులు....

విశాలాంధ్ర-సాలూరు రూరల్: సామాజిక సాధికార బస్సు యాత్ర సాలూరు లో సూపర్ సక్సెస్ కావడంతో ప్రతిపక్ష నాయకురాలు సంధ్యారాణి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండల వైకాపా నాయకులు తెలిపారు. శు క్రవారం మండలంలో మామిడిపల్లి గ్రామంలో మండల వైకాపా అధ్యక్షుడు సువ్వాడ భరత్శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో వైస్ ఎంపిపి రెడ్డి సురేష్,వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి దండి శ్రీనివాసరావు,సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సువ్వాడ రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ జుడుగు,జలహీన వర్గాల నుంచి వచ్చిన ప్రజాక్షేత్రం లో గెలిచి ఎమ్మెల్యేగా ఎన్నిక అయి స్పీకర్,మంత్రులు గా నియమింపబడిన వారిని ఏ నాడు ప్రత్యక్ష ఎన్నికలలో విజయం సాధించని సంధ్యారాణి విమర్శించడం హాస్యాస్పదమన్నారు.2019 ఎన్నికలకు ముందు నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టేందుకు పలు అభివృద్ధి పనులకు అర్థరాత్రి కొబ్బరి కాయలు కొట్టారన్నారు.100 పడకల ఆసుపత్రి,కందులపథం బ్రిడ్జి,మోసూరు బ్రిడ్జి మొదలగు అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి వదిలేశారన్నారు. వాటన్నిటికి రాజన్నదొర కృషితో నిధులు విడుదలయిన తరువాత నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. శివరాంపురం బ్రిడ్జి నిర్మాణానికి 2014 ఎన్నికలలో భంజదేవ్,సంధ్యారాణి లు హామీ ఇచ్చారన్నారు.2014 లో తెదేపా ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు. 2019 ఎన్నికలలో శివరాంపురం గ్రామంలో ఒక్క ఓటు అయిన తనకి మెజారిటీ వస్తే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తానని రాజన్నదొర చెప్పారే తప్ప ఎమ్మెల్యేగా ఎన్నిక అయితే అన్నమాట అనలేదన్నారు.రోడ్ కి అడ్డంగా వేదిక ఏర్పాటు చేశామని సంధ్యారాణి అనడం విడ్డూరంగా ఉందన్నారు. 2014 ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ ఉల్లఘించి మరీ బోసుబొమ్మ కూడలిలో రహదారి కి అడ్డంగా వేదిక ఏర్పాటు చేసి చంద్రబాబు సభ నిర్వహించడం మరిచారా అని గుర్తుచేసారు.అలాగే 2013 లో సంధ్యారాణి ఫోర్తుషిప్ వద్ద రహదారిపై టెంట్ ఏర్పాటు చేసి 15 రోజులపాటు నిరాహారదీక్ష ల పేరిట ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన వైనాన్ని గుర్తుచేస్తున్నామన్నారు.అప్పట్లో బైపాస్ రోడ్ లేకపోవడం ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడ్డారన్నారు. నేడు బైపాస్ రోడ్ ఉన్నందున ఒకరోజు బడుగు,బలహీన వర్గాలకు చెందిన నాయకులు సభ ప్రధాన రహదారి పై నిర్వహిస్తే విమర్శించడం సరికాదన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,వికలాంగ వర్గాల వారికి మంత్రి పదవి,ఎమ్మెల్సీ పదవులు ఇచ్చి దేశంలోనే ముఖ్యమంత్రి జగనన్న వైపు రాష్ట్రం చూసేట్లు చేసిన ఘనత జగనన్నదేనని అన్నారు... తెదేపా హయాంలో చిన్నచూపు చూసారన్నారు.2014 లో అధికారం లోకి వచ్చినప్పుడు గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.సామాజిక సాధికార యాత్రలో రాష్ట్రాభివృద్ధిని సంధ్యారాణి పొంచిన ఎస్సీ,ఎస్టీ,బీసీ నాయకుల,మంత్రులు తమ సామాజిక వర్గం రాజకీయ ఎదుగుదల,సామాజిక వర్గ సంక్షేమం, అభివృద్ధి లాంటి అంశాల గురించి ప్రస్తావిస్తే సంధ్యారాణి సహించకపోవడం శోచనీయమన్నారు. సభ విజయవంతమవడంతో తో సంధ్యారాణి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. అసలు సంధ్యారాణి ఏ సామాజిక వర్గం లో ఉన్నారో ప్రజలకు చెప్పాలన్నారు.ప్రజా క్షేత్రం లో ప్రజా విశ్వాసాన్ని పొందలేని సంధ్యారాణి విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. సొంత పార్టీ నేతలే భాజాలుగా చర్చించుకుంటున్నారన్నారు. ఈ పర్యాయం ఆమెకు టికెట్ ఇచ్చేందుకు అధినేత విముఖత వ్యక్తం చేసినట్లు సొంత పార్టీ కార్యకర్తలే చర్చించు కుంటు న్నారన్నారు. సంధ్యారాణి పై నమ్మకం లేక ఎన్ఆర్ఐ క్యాండిడేట్ లను వెతికే పనిలో టిడిపి అధిష్టానం ఉందన్నారు.టికెట్ రాదని తెలిసి తనవంతు,టికెట్ ప్రయత్నాల్లో భాగంగా అధినాయకత్వం మెప్పు పొందేందుకు వైకాపా పై విషప్రచారం చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు.వరుసగా నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికై నియోజక వర్గ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న రాజన్నదొర ను విమర్శించే స్థాయి సంధ్యారాణి కి లేదన్నారు. అభివృద్ధి కి చర్చకు సిద్ధమని ఎన్నిసార్లు సవాల్ విసిరిన స్వీకరించలేని స్థితిలో తెదేపా ఉన్నారన్నారు.స్పీకర్ పార్టీ కార్యక్రమాలలో ఎలా పాల్గొంటారని ప్రశ్నించిన సంధ్యారాణి గత ప్రభుత్వ హయాంలో స్పీకర్ గా పనిచేసిన కోడెల శివప్రసాదరావు నాడు చంద్రబాబుకు పాలాభిషేకం చేయడమే కాకుండా పార్టీ కండువాలు వేసి బహిరంగంగా సమావేశాల్లో పాల్గొన్న సంగతి నాడు ఎమ్మెల్సీగా ఉన్న సంధ్యారాణి కి తెలియదా అని ప్రశ్నించారు. చేశారు.వివాదాలతో కూడిన రాజకీయాలు చేయడం వలనే రాజన్నదొర కు ప్రజలు పట్టం కడుతున్నారన్నారు.ప్రజాక్షేత్రంలో విజయం సాధించని సంధ్యారాణి నీతి,నిజాయితీ, నిబద్ధత తో కూడిన రాజకీయాలు చేయాలే తప్ప కుళ్లు,కుతంత్రాలతో కూడిన రాజకీయాలు విజయాన్ని అందించ లేవన్నారు. ఈ కార్యక్రమం లో వార్తలు పాడు పెట్టింది మాధవ మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

మున్సిపల్ హక్కులపై ఉద్యమించిన నాయుడు దేవిడ్

విశాలాంధ్ర - సాలూరు టౌన్ : మునిసిపల్ వర్కర్ల హక్కులకై ఉద్యమించిన నేత దేవిడ్ అని యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.వై నాయుడు అన్నారు. రాష్ట్రంలో, మున్సిపల్ కార్మికుల హక్కులు కోసం జరిగే పోరాటాల్లో ముందుండి నడిపి, హక్కుల సాధన కోసం నిలబడిన వ్యక్తి కామ్రేడ్ మన్నం దేవిడ్ గారు చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. శుక్రవారం దేవిడ్ గారి మృతికి సంతాపంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో కార్మికులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల ,వేసి, నివాళులర్పించి పార్వతీపురం మున్సిపల్ యూనియన్ నాయకులు రవి తల్లిగారైన మైనమ్మ నిన్న అకాల మరణం చెందాలని ఆమెకు ఈ సమావేశం నివాళి అర్పించింది,అనంతరం సాలూరు పట్టణ కార్యదర్శి టి శంకర్ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. కామ్రేడ్ దేవిడ్ గారు విజయవాడ నగర కార్యదర్శిగా, పనిచేస్తూనే రాష్ట్ర కమిటీ లో అనేక బాధ్యతుల్లో పనిచేశారని, 1998 నుండి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ లో కీలకమైన సమస్యలపై జరిగిన పోరాటాల్లో అగ్రభాగాన ఉన్నారని అన్నారు. సిపిఎంలో కూడా చురుకుగా పని చేసే వారని, దేవిడ్ గారి కుమార్తెలకు, కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు అయిన, ఐలమ్మ, స్వరాజ్యం ఉదయం, పేర్లు పెట్టారని, ఇది దేవిడ్ ఔన్నత్యాన్ని యూనియన్ పట్ల ఆయనకి ఉన్న గౌరవాన్ని తెలియజేస్తుందని తెలిపారు. మునిసిపల్ రంగంలో నేడు,రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణ తీసుకొస్తుందని పేర్కొన్నారు. అలాగే పర్మినెంట్ చేస్తామన్న హామీని మరిచిందని పర్మినెంట్ కార్మికులకు జీతం తప్పితే ఎలాంటి ఇతర అలవెన్స్ లో ఇవ్వడం లేదని వీటి అన్నింటి పైన పోరాటాలు ముందుకు తీసుకెళ్లాల్సినటువంటి బాధ్యత దేవిడ్ వారి వారసులుగా మన అందరిపై ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మీడియా కార్యదర్శి టి రవి, సభ్యులు శ్రీను, పర్మనెంట్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి వెంకటరావు, సామయ్య, పోలరాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు ముఖ్యమంత్రి కావాలి

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా పార్వతీ పురం మక్కువ మండలంలో ఆంధ్ర ప్రదేశ్‌కి జగన్ ఎందుకు ముఖ్యమంత్రి కావాలి ముఖ్య అతిథిగా మక్కువ మండల మావుడి శ్రీనివాసునాయుడు మరియు మక్కువ మండల వైఎస్సార్సీపీ నాయకులు మావుడి రంగునాయుడు పాల్గొని. మనం ప్రజలకు ఏమ్ చేసాము, ఎంత మంచి చేసాము అనేవి ప్రతీ ఇంట్లో ప్రతీ గ్రామంలో ప్రతీ పట్టణంలో మన కళ్లెదుటే కనబడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి సీఎం కావాలి కార్య క్రమానికి పార్టీ జెండా ఆవిష్కరణకు మావుడి సోదరులు హజరు అయ్యారు. ఇ కార్య క్రమానికి వైఎస్ ఆర్సీపీ నాయకులు మరియు సచివా లయం కన్వీనర్లు ఎంపీడీవో సూర్య నారాయణ తహ శీల్దార్ సూర్య నారాయణ నోడల్ అధికారి దేవ కుమార్ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారదులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురంలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలి'

విశాలాంధ్ర - పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం మండలం గుమ్మ లక్ష్మీపురం పంచాయతీలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎంపీడీవో సాల్మన్ రాజు ఇతర శాఖల అధికారులు ప్రదర్శించారు. సచివాలయం పరిధిలో అభివృద్ధి పనులు కాకుండా 33 రకాల సంక్షేమ పథకాలలో ఎంత మంది లబ్ధిదారులు ఎంత మొత్తంలో లబ్ధి పొందుతున్నారు వివరించారు. ఇందులో ప్రత్యక్షంగా ముఖ్యమంత్రి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారులు ఖాతాలో జమ చేసిన నగదు పాటు పరోక్షంగా ప్రజలకు ప్రభుత్వం ద్వారా కలిగిన ప్రయోజనాలు ముద్రించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నగదు బదిలీ పరోక్ష ప్రయోజనాలు ద్వారా 4,69,459 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు అందించగా అందులో గుమ్మలక్ష్మీపురం పంచాయతీకి 5.15 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు దీనమయ్య వివరించారు. అనంతరం లబ్ధిదారుల సమక్షంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. పార్టీ ఆదేశాలు మేరకు ప్రతి ఇంటింటికి సందర్శన చేపట్టి లబ్ధి పొందిన ప్రతి ఒక్కరిని మేల్కొలుపుతామని చెప్పారు. అనంతరం పార్టీ పెద్దలతో గ్రామంలో చర్చలు జరిపి రాత్రి బస చేశారు. వైసీపీ మండల బృందనేతలు సచివాలయం కన్వీనర్లు రథసారథులు లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దీనమయ్య, సర్పంచ్ బొత్తాడ శంకర్రావు, ఎంపీడీవో సాల్మన్ రాజు, జడ్పీటీసి రాధిక, వైస్ ఎంపీపీ నిమ్మక శేఖర్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ గోరిశెట్టి గిరి మండల ఇంచార్జ్), ఏపీడివో జగదీష్ కుమార్, మండల వ్యవసాయ చైర్మన్ ఏ చిన్నారావు పాల్గొన్నారు.

బల్లుకోట రహదారి నిర్మాణం అడ్డుకున్న అటవీశాఖ

విశాలాంధ్ర - కురుపాం : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన బల్లుకోట శాస్వత రహదారి నిర్మాణ పనులను అటవీ శాఖ శుక్రవారం అడ్డుకుంది. అటవీశాఖజిల్లా అదికారులు ఆదేశాలు మేరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కిరణ్ కుమార్ పనులు తాత్కాలికంగా నిలిపివేయాలని గిరిజన సంక్షేమ ఎ.ఈ కి సూచించారు. శాస్వత రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడిన తమకు ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణి క్రృషీ తో రహదారి మంజూరైందని పనులు చకచకా నడుస్తున్న సమయంలో అటవీ శాఖ జిల్లా అదికారులు ఆదేశాలు మేరకు బి.టీ రహదారి పనులు తాత్కాలికంగా ఆపివేయాలని ,అటవీశాఖ పూర్తి అనుమతి వచ్చిన తర్వాత నే కొనసాగించాలని సూచించడం పై గ్రామస్తులు మండిపడ్డారు.. ఈసందర్భంగా ఎఫ్.బి.ఓ కిరణ్ మాట్లాడుతూ ఐటిడిఎ నుంచి అనుమతి కోసం దరఖాస్తు పెండింగ్ లో ఉందని డి.ఎల్.సి, అటవిశాఖ అనుమతి తర్వాత బిటి వేయాలని అంతవరకూ పని ఆపివేయాలని జిల్లా అదికారులు సూచనలు సంబంధించిన ఇంజనీరింగ్ శాఖ కు తెలిపామని అన్నారు. రెండు రోజుల లో తమకు స్వాతంత్ర్య వచ్చిన ఆనందం రాబోయే తరుణంలో అటవీశాఖ అడ్డుకోవడం పై బల్లుకోట గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేశారు. వర్షాకాలంలో ద్వీపాన్ని తలపించేలా మూడు వైపులా నీరు ఒక వైపుమాత్రమే అధ్వాన్నంగా ఉండే రహదారి ఉండే తమ ఊరు ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో రహదారి మంజూరు కు ప్రయత్నం చేయటం రెండు రోజుల్లో పని పూర్తి కావస్తున్నా సమయంలో నిలిపివేయాలని అడ్డుకోవడం ఖండించాలని ఐటిడిఎ, కలెక్టర్ చొరవతో వెంటనే అటవీ శాఖ అనుమతి మంజూరు చేయాలని మొరపెట్టుకున్నారు.

బాడంగిలో చెకుముకి టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర - తెర్లాం : బాడంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో సమగ్రశిక్ష సహకారంతో చెకుముకి సైన్స్ సంబరాలు 2023లో భాగంగా పాఠశాల స్థాయిలో 8,9,10 తరగతుల విద్యార్థులలో సైన్స్ పైన సంపూర్ణ అవగాహన, కుతూహలం, సైన్స్ విజ్ఞానం, మూఢ నమ్మకాలను విడనాడేలా విద్యార్థులలో అవగహన కలిగేటట్లు ఈ టాలెంట్ టెస్ట్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు ఈ టెస్టులో పెద్ద మొత్తంలో విద్యార్థులు పాఠశాలనుండి హాజరయ్యారు ఈ టెస్టులో విజేతలు నవంబరు 30న మండల స్థాయి, డిసెంబర్ 17న జిల్లా స్థాయి, జనవరి 27,28న రాష్ట్ర స్థాయి పోటీపడతారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్.ఎం తెంటు వెంకట లక్ష్మి,సైన్స్ ఉపాధ్యాయులు సబ్బేనా సత్యన్నారాయణ, కె.ఈశ్వరరావు, డి.రమేష్, ఎస్.రామారావు, ఐవి.ప్రసాద్ ఇతర ఉపాధ్యాయులు రామారావు, గోవిందరావు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు

విశాలాంధ్ర - రామభద్రపురం : వైయస్ఆర్ ప్రభుత్వం పై ప్రజలు విసిగి చెందారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. శుక్రవారం బాబు సూరీటి భవిష్యత్తు కుగ్యారెంటీ అనే కార్యక్రమం మండల కేంద్రంలో పెద్దింటి వీధి, మెయిన్ రోడ్డు ,వసంతల వీధి లో కార్యకర్తలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ ప్రజలకు మరల చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచే నాయకుడు ఆయనేనని అన్నారు. బాబు వస్తే అందరికీ జాబులు వస్తాయని, మహిళలందరూ ఆర్థిక స్వలంబనతో ఉంటారని అన్నారు. అలాగే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని అన్నారు. అలాగే బాబు ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర - పార్వతీపురం/పార్వతీపురం టౌన్ : జనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయాలని, ఒక సారి జగనన్నకు చెబుదాం కార్య క్రమంలో తెలియజేసిన సమస్య గురించి ప్రజలు మరల రాకుండా పరిష్కారం చూపాలని జాయింటు కలెక్టరు ఆర్.గోవిందరావు తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించే జగన్నకు చెబుదాం కార్యక్రమంను శుక్రవారం పార్వతీపురం కలెక్టరు కార్యా లయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఆర్. గోవింద రావు, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, రెవిన్యూ డివిజినల్ అదికారి కె.హేమలతతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీల పరిష్కారం గూర్చి సంబంధిత అధికారులతో నేరుగా చర్చించి, సూచనలు చేసారు. పార్వతీపురం మండల స్థాయి జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు సామాజిక, వ్యక్తిగత అంశాలపై 32 అర్జీలు అందజేసారు. లిపార్వతీపురం మండలం పార్వతీ పురం పట్టణంలో ముస్లిములకు స్మశాన వాటిక లేక చాలా ఇబ్బంది పడుతున్నామని, ప్రభుత్వం తరపున స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలని ఎ.మునీమ్ మరియు ఇతరులు కోరారు. పార్వతీపురం, పెదబొండపల్లి చెందిన అల్లం సురేష్, రాములమ్మ దంపతులు నడవలేని స్థితిలో ఉన్నందున వారికి త్రిచక్ర మోటారు వావానాలు మంజూరు చేయాలని, మన్యం జిల్లా దిన్యాంగుల పరిరక్షణ సమితి ప్రెసిడెంటు పిట్ల గంగులు కోరారు. సుడిగాం గ్రామానికి చెందిన మజ్జి దశరథ్ కు వినికిడి లోపం కలదని దివ్యాంగుల కోటాలో ఉపాధి కల్పించాలని మంజూరు చేయవలసినదిగా కోరారు. పార్వతీపురం మండలం 18వ వార్డులో 20 ఏళ్ల నుంచి నివసిస్తున్నామని ప్రభుత్వం వారు పట్టాలిచ్చి పక్కా ఇల్లు కట్టుకోమన్నారని, కాని ప్రభుత్వ యంత్రాంగం అడ్డుకుంటుందని ఇల్లు నిర్మాణం జరుపు కునేందుకు సహకరించాలని కె.దమయంతి, ఇతరులు దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి బి.జగన్నాథరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజి నీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీరరాజు, జిల్లా పౌర సరఫరాల అదికారి సూర్యారావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలి

విశాలాంధ్ర - రామభద్రపురం : జగన్మోహన్ రెడ్డిని మరొక సారి ముఖ్య మంత్రిగా ఎన్నుకోవాలని ప్రజలు దృఢ సంకల్పంతో ఉన్నారని మండల అధ్యక్షులు చోక్కాపు లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం సచివాలయం ఒకటి పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు అవసరమానే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అంద జేస్తున్న పథకాలను ప్రజలకు తెలియపరిచారు. మరల జగన్మోహన్ రెడ్డిని మనందరం ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన వారందరికీ ఈ ప్రభుత్వం పథకాలు గ్రామ వాలంటీర్ల ద్వారా అందించడం గొప్పతనమని అన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు ఇచ్చే ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ మండల అప్పికొండ లక్ష్మును నాయుడు, జడ్పిటిసి సరస్వతి, పలువురు కన్వీనర్లు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

తెర్లాం : బాడంగి: బాడంగి మండలంలో జగనన్న ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు కావాలి ప్రో గ్రాంలో మొదటి రోజు డోర్ టు డోర్ సర్వే చేస్తున్న మండల పార్టీ ప్రెసిడెంట్ బొమ్మి నేని వెంకట నాయుడు, జడ్పిటిసి పెద్దింటి రామారావు, ఎంపీపీ ప్రతినిధి తెంటు మధుసూదన్ రావు మరియు మండల జేసిఎస్ ఇంచార్జ్ మురిపి శంకరరావు నిర్వహించారు. అలాగే సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు వలంటీర్లు వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డైల్ యువరు డియంకు వినతుల వెల్లువ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక ఆర్టీసీ డిపోలో పార్వతీపురం ఇన్ చార్జి డిపో మేనేజర్ టివిఎస్ సుధాకర్ దయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 23 మంది ఫోన్ చేసి వారి యొక్క సూచనలు అందచేసారు. 13 మంది పార్వతీపురం నుండి పెదబుడ్డిడి వయా రావివలస నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించమని కోరినారు. కండక్టర్ దురుసు ప్రవర్తన పై ఒకరు ఫిర్యాదు చేసినారు. పార్వతీపురం నుండి బత్తిలి, మసిమండ నైట్ హాల్ట్, కూనేరు నైట్ హాల్ట్, సరవ పాడు,రాజ్యలక్ష్మిపురం, కళ్ళికోట, సంగంవలస గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని,గుచ్చిమి, మరిపివలస, సీతా నగరం, కోటవానివలస వద్ద బస్సులు ఆగేటట్లు,సురేష్ స్కూల్ కి, నర్సిపురం మధ్యలో ఉన్న పద్మ పేరంటాలు గుడి వద్ద రిక్వెస్ట్ స్టాప్‌బోర్డ్ పెట్టమని అడిగారు.వైకేఎం కాలనీ, వెంకంపేట "గోరీల వద్ద అల్ట్రా డీలక్స్ బస్సులు ఆపి, ప్రయాణీకులను ఎక్కించుకొనే ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. గం.09.00లకు, 14.00లకు పార్వతీపురం నుండి తాడికొండకి అదనపు ట్రిప్‌ల ఏర్పాటు చేయమని అడగగా వారి సూచనలను పరిశీలించి తగు చర్యలు చేపట్టబడునని ఇంచార్జ్ డిపో మేనేజర్ సుధాకర్ తెలిపారు.

స్నేహితునికి ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక బాయ్స్ ఆర్.సి.యం స్కూల్‌లో విద్యను అభ్యసించిన 1995 వ సంవత్సరం బ్యాచ్ కు చెందిన ఇస్కల శేఖర్ పట్టణంలోని రెల్లి వీధిలో నివాసం ఉంటున్నాడు.గత కొంతకాలం నుండి టీబీ వ్యాధి అనారోగ్యం ,ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ బతుకు జీవనం కొనసాగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న చిన్న నాటి స్నేహితులు కష్టం చూసి నీకు మేమున్నాం భయపడొద్దు మా వంతు సహాయ సహకారం ఎప్పుడూ ఉంటుందని తనకు ధైర్యాన్ని ఇచ్చి స్నేహితులు అందరూ కలిసి వచ్చి రైస్, కిరాణా సామాన్లు, మెడికల్ ఖర్చు నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 1995 పూర్వ విద్యార్థులు, శ్రీ సాయి అమ్మా యువజన సేవా సంఘం సభ్యులు, బెలగాం జయప్రకాష్ నారాయణ, సుంకరి కమల్ కుమార్, జమ్మూ మురళి, పిల్ల శ్రీనివాసరావు, చెవిటి లక్ష్మణరావు, బెనియా లక్ష్మీనారాయణ, కొత్తకోట కోటీ, దేవుపల్లి దాసు, కొరాడ చక్రధర్, అందజేశారు. అనంతరం బెలగాం జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ తన స్నేహితుడు తొందరగా కోలుకోని, ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

తెలుగు దేశం నాయకులపై తప్పుడు కేసులు

విశాలాంధ్ర - కురుపాం : రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగు సంవత్సరాల 7నెలల పాలనలో తెలుగు దేశం పార్టికి చెందిన వందల మంది పై తప్పుడు కేసులు పెట్టారని నియోజకవర్గ ఇన్చార్జి తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగు దేశం పార్టి కార్యాలయంలో మాట్లాడుతూ తప్పుడు కేసులు తో తెలుగు దేశం పార్టి ని అడ్డుకోలేరని వైఎస్సార్ కాంగ్రెస్ అవినీతి అక్రమాలపై నిరంతర పోరాటం ,ప్రజాచైతన్య కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెట్టిన తప్పుడు కేసులు పై ఆధారాలు తో న్యాయ పోరాటం చేయ బోతున్నమని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ కెవికొండయ్య ,నాయకులు వెంపటాపు భారతీ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికై మళ్లీ జగనన్నే రావాలి : ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి



విశాలాంధ్ర - కురుపాం : మళ్లీ జగనన్నే ఎందుకు రావాలి కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలు బోర్డు ను కురుపాం..2 సచివాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్తు రాజు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పాలన సమూల అభివృద్ధి జరగాలంటే మళ్లీ జగనన్నే రావాలని అన్నారు. గత మోసపూరిత తెలుగు దేశం పార్టి ప్రభుత్వం లా ఎన్నికల ముందే ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే పార్టీ వైసీపీ కాదని అన్నారు. మ్యానిఫెస్టోలో పొందుపరచిన ప్రతీఒక్క హామీ ని నేరుగా ఇంటి వద్దకు ఎలాంటి వ్యయప్రయాసలు లేకుండా నేరుగా అర్హులైన వారందరికీ అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. సంక్షేమ పథకాలు మంజూరు లో ఏఒక్క ప్రజాప్రతినిధి జోక్యం లేకుండా నేరుగా వాలంటీర్ వివరాలు తీసుకుని ఆన్లైన్ చేయడమే తడువుగా బటన్ నొక్కి మహిళలు ఖాతాలో నికి జమ చేస్తున్నారని అన్నారు. పార్టీలు తో సంబంధంలేకుండా ,ఓట్లు వేయని వారికి కూడా తారతమ్యం లేకుండా సంక్షేమ ఫలాలు అందిస్తున్న జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి అఖండ విజయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత జడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ నిషార్, సర్పంచ్ జి.సుజాత, ఉపసర్పంచ్ షేక్ ఆదిల్, ఎంపీటీసీలు స్వామి, బంగారు నాయుడు, సంతోషి, కన్వీనర్ గౌరీశంకర్, నాయకులు,శెట్టి నాగేశ్వరరావు, అంధవరపు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులుగా సౌమ్య, నాగమణి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : భారతీయ జనతా పార్టీ జిల్లా వ్యాప్తంగా బలోపేతంలో భాగంగా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులుగా ఎన్ సౌమ్య, కె.నాగమణిని ఆ పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గంటి కోట శాంతి నియమించారు. వీరితో పాటు కార్యదర్శులుగా టీ.పావని, డి.కామేశ్వరి, సిహెచ్.లక్ష్మీకాంతం, సత్యవతి, ఎస్.జాహ్నవి, ప్రసన్నలతో పాటు 20 మందితో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గండికోట శాంతి మాట్లాడుతూ రానున్న కాలంలో మండల స్థాయిలో మహిళా మోర్చాలను బలోపేతం చేసేందుకు పూర్తిస్థాయిలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా చూడాలన్నారు. రానున్న కాలంలో మహిళలంతా భారతీయ జనతా పార్టీ గెలుపునకు పూర్తి స్థాయిలో కృషి చేయాలన్నారు

పోక్సో కేసులో నిందితుడికి 2సం,, 3 మాసాలు జైలు

రూ. 1,500/- జరిమానాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా బొబ్బిలి పోలీసు స్టేషనులో 2021 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడైన బొబ్బిలి మండలం మెట్టవలస గ్రామానికి చెందిన అడబాల సతీష్ (వయస్సు 23సం.లు)కు 2 సం?ల 3మాసాలు జైలు, రూ.1500/-లు జరిమానా విధిస్తూ ప్రత్యేక పోక్సో న్యాయస్థానం శిక్ష విధిస్తూ నవంబరు 10న తీర్పు వెల్లడించిందని జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. నిందితుడు అడబాల సతీష్ మైనరు బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించి లైంగిక నేరంకుపాల్పడడంతో బొబ్బిలి పోలీసు స్టేషనులో పోక్సో చట్టం ప్రకారం అప్పటి ఎస్ఐ వెలమల ప్రసాదరావు కేసు నమోదు చేసి, దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడిని అరెస్టు చేసి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసులో ప్రాసిక్యూషను త్వరతిగతిన పూర్తి చేసి నిందితుడికి శిక్షపడే విధంగా చర్యలు చేపట్టామన్నారు. నిందితుడు అడబాలసతీష్ పై నేరం రుజువు కావడంతో స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు జడ్జి కె. నాగమణి నిందితుడికి 2 సం?ల 3 మాసాలు సాధారణ జైలు శిక్ష, రూ. 1500/-ల జరిమాన విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు. ఈ కేసులో పోలీసువారి తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మావూరి శంకరరావు వాదనలు వినిపించగా, బొబ్బిలి పోలీసు స్టేషన్ కోర్టు హెడ్ కానిస్టేబులు సి. హెచ్ స్వామినాయుడు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పర్చారన్నారు. పోక్సో కేసులో త్వరితగతిన నిందితుడికి శిక్ష పడే విధంగా వ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక అభినందించారు.

చోరీ కేసులో ఇద్దరు దొంగలు అరెస్టు

విశాలాంధ్ర - జామి : మండలంలోని భీమసింగి గ్రామంలో ఈఏడాది ఆగస్టు నెలలో జరిగిన ఓ చోరీ కేసులో ఇద్దరు దొంగలను పట్టుకున్నట్లు జామి ఇన్‌చార్జి ఎస్ఐ లోవరాజు తెలిపారు. వివరాల్లోకి వెళితే భీమసింగి గ్రామంలో కంది గురునాయుడు ఇంట్లో ఆగస్టు నెలలో దొంగతనం జరిగింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో భాగంగా విచారించగా నెల్లిమర్ల మండలంలోని జరజాపుపేట గ్రామానికి చెందిన అవనాపు అప్పలస్వామి ఉరఫ్ బిల్లాను, బుగత రాజేష్ ఉరఫ్ చింతపిక్కలోదులను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించారు. వీరినుంచి చోరీ చేసిన 6 తులాల బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వీరిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం ఎస్‌కోట కోర్టుకు తరలించామని పోలీసులు తెలిపారు.

తెర్లాం పోలీస్టేషన్‌లో తనిఖీలు

విశాలాంధ్ర - తెర్లాం : మండల కేంద్రంలో శుక్రవారం తెర్లాం స్థానిక పోలీ స్టేషన్‌లో బొబ్బిలి సిఐ ఎస్.తిరు మల రావు సామాజిక తనిఖీ నిర్వ హించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ దీపావళి పండగ సదర్భంగా బాణాసంచా, మందుగుండు సామానుకి తయారీ చెయ్యడంకు కానీ, అమ్మడం కానీ ఎటువంటి పర్మిషన్‌లు లేవని వివరించారు. అలాగే మందుగుండు సామాను రవాణా చేసిన ఎక్కడ నుంచి ఎక్కడికి తరలించిన, లైసెన్స్ లేనివారు అమ్మిన పోలీస్ డిపార్ట్మెంట్ కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని బొబ్బిలి సిఐ ఎస్.తిరుమలరావు విలేకర్‌తో తెలిపారు.

పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం... జగనన్న సంకల్పం

విశాలాంధ్ర - సీతంపేట : మండలంకుడ్డపల్లి గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం ప్రారంభించిన పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి. ఇంటింటికీ వైద్యాన్ని అత్యంత సులువుగా అందించటమే లక్ష్యంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు ముందుకు వేస్తున్నారని పాలకొండ నియోజకవర్గ శాసన సభ్యులు విశ్వాసరాయి. కళావతి తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ వైద్యఆరోగ్య రంగంలో సీఎం జగనన్న గొప్ప సంస్కరణలు చేపడుతున్నారని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు నిరంతరం పరితపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కరేనని తెలిపారు. ప్రతి గడపకూ వెళ్లి, ప్రతి వ్యక్తికి నాణ్యమైన వైద్యాన్ని అందించటమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ధ్యేయంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష పథకంప్రవేశ పెట్టారని, ఆరోగ్యంపై అశ్రద్ధ వహించి తీవ్ర అనారోగ్యానికి గురైనవారిని గుర్తించి వారికి వైద్య సేవలందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అన్నారు. ప్రతి ఒక్కరికీ ఇంటివద్దకే మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఆమేర వైద్య సేవలను అందించే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం దేశంలోనే ఎక్కడా లేదన్నారు. పాలకొండ నియోజవర్గంలోని 102 సచివాలయాలలో ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమము విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.

డీసీసీబీలో ఈ- ఆఫీసు ప్రారంభం



విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో ఈ-ఆఫీసు ప్రారంభించారు. దీనిలో భాగంగా బ్యాంకు ప్రధాన కార్యాలయం సమావేశ భవనంలో ఈ - ఆఫీసుపై కలెక్టరేట్ లోని ఎన్ఐసీకి చెందిన రిసోర్స్ పర్సన్స్ బాలకృష్ణ, శంకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీసీబీ సీఈఓ కెంబూరు జనార్ధన మాట్లాడుతూ ఖాతాదారులకు మెరు గైన, నాణ్యమైన సేవలను సకాలంలో పారదర్శకంగా అందించేందుకు ఈ-ఆఫీసు ప్రారంభించామని చెప్పారు. రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా విజయనగరం డీసీసీబీ లోనే ఈ- ఆఫీసు ప్రారంభమైందని అన్నారు. ఇకనుంచి జిల్లాలోని అన్ని డీసీసీబీ బ్రాంచ్‌ల్లో అమలు జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆప్ కాబ్ జనరల్ మేనేజర్, డీసీసీబీ ఓఎస్డీ జీవిఎస్ఎన్.రాజు, డీసీసీబీ జనరల్ మేనేజర్లు కెవివిఆర్ఎస్ సత్యనారాయణ వాసు, సిహెచ్ ఉమామహేశ్వరరావు, డీసీఎంలు బిఎస్ఎస్ ప్రసాద్, రామకృష్ణ, లక్ష్మణరావు, పివిఎస్ రామారావు, ఎంజీఎంలు రామ్మోహన్, శ్రీనివాసుల నాయుడు, మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రత్నాల బాలకృష్ణకు గురజాడ ఉత్తమ కవితా పురస్కారం

విశాలాంధ్ర - విజయనగరం : గురజాడ సాంస్కృతిక సమాఖ్య, విజయనగరం వారు గురజాడ వర్ధంతి సందర్భంగా నవంబర్ 30 తేదిన విజయనగరంలో నిర్వహించే గురజాడ సాహితి చైతన్యోత్సవంలో భాగంగా గురజాడ ఉత్తమ కవితా పురస్కారంతోలి సత్కరించే విషయమై జాతీయ స్థాయిలో నిర్వహించిన కవితల పోటీలో లిరత్నాల బాలకృష్ణలి ఎంపిక కాబడినట్లు ప్రధాన కార్యదర్శి కాపుగంటి ప్రకాష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. రత్నాల బాలకృష్ణ విజయ నగరం అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేే కవితల పోటీల్లో విజేతగా నిలిచారు. విజయనగరం లో నిత్యం సభలు, సమావేశాలు, అనేక కవి సమ్మేళనాలు నిర్వహిస్తూ సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తున్నారు. వీరు విజేతగా నిలిచి నందుకు అభి నందిస్తూ అభ్యుదయ రచయితల సంఘం జీవన్ చలం, సాహితీ స్రవంతి చీకటి దివాకర్, సహజ సంస్థల ఎన్.కె. బాబు అభినందనలు తెలియ జేశాయి. జాతీయ స్థాయిలో 90 కి పైగా కవులు పాల్గొన్నారని గురజాడ ఉత్తమ సాహితి పురస్కార గ్రహీతలను ప్రసంసా పత్రము, జ్ఞాపిక, 2000 నగదు పారితోషకం తో లిఆస్కార్ అవార్డ్ గ్రహీత శ్రీ చంద్ర బోస్ గారిచేలి గురజాడ సమాఖ్య సమర్పించే గురజాడ విశిష్ట పురస్కార ప్రధాన సభలో సత్కరించడం జరుగుతుందని తెలియ జేశారు. ఈ నిర్వహణ భాద్యత వహిం చిన సాహితివేత్త డా. జక్కు రామకృష్ణ గారికి, శ్రీమతి మానా ప్రగడ సాహితి గారికి, తుది నిర్ణయానికి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన డా. మాడభూషి సంపత్ కుమార్, సంచాలకులు, ప్రాచీన విశిష్ట తెలుగు విశ్వ విద్యాలయం, నెల్లూరు వారికి, ప్రముఖ కవి శ్రీ రావి రంగారావు గారు, గుంటూరు వారికీ, శ్రీ ఎస్.వి. సూర్యప్రకాష్ రావు, సీనియర్ పాత్రికేయులు, రచయిత మరియు వ్యవ స్థాపక అధ్యక్షులు నవ సాహితి ఇంటర్నేషనల్, చెన్నై వారికి హృదయ పూర్వక ధన్య వాదాలు తెలియజేసారు.

బాబు ష్యూరిటీ.... భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర - దత్తిరాజేరు : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలమేరకు టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి కరణం శివ రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం మరడాం గ్రామ వీధుల్లో ఇంటింటికి వెళ్లి" బాబు ష్యూరిటీ - భవి ష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీకి మంచి భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం అని అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోను రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు యువతకు, మహిళలకు ఇచ్చిన హామీలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కే కృష్ణాపురం సర్పంచ్ కర్రి రామకృష్ణ, సతీష్, రామారావు, కురిమినాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.